Nov 10, 2012

ఆంధ్రజ్యోతి

# నగరంలో 'ఎజీ' కార్యకలాపాలు




**ఆంధ్రజ్యోతి, బెంగళూరు :** అంతర్జాతీయ స్థాయిలో పేరుగడించిన ప్రముఖ నిర్మాణ రంగ సంస్థ 'ఎజీ' గ్రూప్ భారతదేశంలో రానున్న యేడాది నాటికి రూ.650 కోట్ల విలువ చేసే ప్రాజెక్టులు ప్రారంభించాలని తీర్మానించింది. నగరంలో శుక్రవారం జరిగిన ఒక కార్యక్రమంలో బెంగుళూరు ఎజీ కార్యకలాపాలకు లాంఛనంగా శ్రీకారం చుట్టారు. ప్రారంభదశలో రూ.150 కోట్ల ఖర్చుతో రెండు ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు చేపట్టబోతున్నట్లు సంస్థ చైర్మన్ షబ్బీర్ సైఫుద్దీన్, మేనేజింగ్ డైరెక్టర్ హిషాం సయ్యద్ తమీజ్ మీడియా సమావేశంలో తెలిపారు. అంతర్జాతీయంగా ఖ్యాతి గడించిన అషాయ్ డిజైన్ కార్పొరేషన్ సిఇఓ టోనీ అషాయ్ ఈ రెండు ప్రాజెక్టులతోపాటు 'ఎజీ' ప్రాజెక్టులన్నింటికీ అంతర్జాతీయ సొబగులతో డిజైనింగ్ సమకూర్చనున్నట్లు తెలిపారు. బెంగుళూరులోని ఒక ప్రాజెక్టు హెణ్ణూరు రోడ్డులోనూ మరో ప్రాజెక్టు వైట్‌ఫీల్డ్‌లో ప్రారంభించి 18 నెలల అవధిలో పూర్తి చేయాలని సంకల్పించారు. హెణ్ణూరు రోడ్డులో కోరింత్ పేరిట 25 బోటిక్ రో విల్లాలను ఏర్పాటు చేస్తారు. అవెన్యూ బోటిక్ రెసిడెన్సీ పేరిట వైట్‌ఫీల్డ్‌లో లగ్జరీ అపార్ట్‌మెంట్లు నిర్మిస్తారు. నాణ్యతా ప్రమాణాల విషయంలో అంతర్జాతీయస్థాయిలో ప్రజలకు అందించడమే తమ ఉద్దేశ్యమన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ప్రాజెక్టులను చేపట్టే ఆలోచన ఉందన్నారు.

EZZY GROUP